క్లుప్తంగా

మల్లికార్జునస్వామికి పూజలు

టెక్కలి: రావివలసలోని ఎండల మల్లికార్జున స్వామిని సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసనంద స్వామి ఆదివారం దర్శించుకున్నారు. అర్చకులు యుగంధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయానికి సమీపంలో గల అయ్యప్పస్వామి ఆలయంలో సత్సంగంలో పాల్గొన్నారు. ఈయనతో పాటు ప్రతినిధులు నిత్యానంద స్వామి, కె.రామ్‌ప్రసాద్, హరిశ్చంద్ర మాస్టార్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న వసంతరావు

వజ్రపుకొత్తూరు: మండలంలోని చిన్నమురహరిపురం గ్రామంలో పంచాయతీ నిధులు రూ.3 లక్షలు వెచ్చించి సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతున్నామని ఎంపీటీసీ సభ్యుడు గొరకల వసంతరావు తెలిపారు. గ్రామంలో కొండవూరు బీటి రహదారి నుంచి ఇల్లమల్ల పోలయ్య తోట వరకు చేపట్టనున్న రోడ్డు పనులకు ఆదివారం శంకస్థాపన చేశారు. 15 రోజుల్లో పనులు పూర్తి కావాలని అధికారులను కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పీఎంపురం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కళిశెట్టి గోపాల్, ఇ.పోలయ్య, జి.గోపాల్, కామేష్, కె.ప్రసాద్, కె. రాజారావు, పి.నాగేశ్వరరావు, బి.గన్నెయ్య ఉన్నారు.

పూండిలో మోస్తరు వర్షం



వర్షం కురుస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూండిలో ఆదివారం మోస్తరు కురిసింది. మధ్యాహ్నం 12.30 నుంచి రెండు గంటల వరకు కురిసిన వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క వంశధార జలాలు శివారు ప్రాంతాలకు చేరడంతో రైతులు దమ్ములు చేపట్టేందుకు ముందుగా ఏరువాక పూజలకు సిద్ధం అవుతున్నారు. తాజాగా కురిసిన వర్షం పంటలకు మరింత ఉపయోగంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

భక్తిశ్రద్ధలతో ధనరాజులమ్మకు పూజలు



ధనరాజులమ్మ దర్శనానికి బారులుదీరిన భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవంగా లొద్దపుట్టిలో పూజలందుకుంటున్న ధనరాజుల తులసమ్మకు ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచిభక్తులు మేళాతాళాలతో అమ్మవారిని ఊరేగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గెజిట్ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలి



నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతున్న పీఆర్‌టీయూ ప్రతినిధులు

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం జూలై 12 వతారీఖున జీపీఎస్‌పై విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని పీఆర్‌టీయూ సోంపేట, కంచిలి మండలశాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. రెండు మండలాల ప్రతినిధులు మండల విద్యావనరుల కేంద్రంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గెజిట్ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవడంతో పాటు జూలై 2023 నుంచి అమలు చేయాల్సిన 12వ పీఆర్‌సీకి కనీసం ఐఆర్ అయినా ప్రకటించాలన్నారు. రెండు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాలిబందు, చంద్రశేఖర్, శంకర్, తారక్ ఉన్నారు.

వంశధార కాలువలో పూడిక తీత పనులు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలో గల వంశధార శివారు ప్రాంతాలకు సాగు నీరు అందించే 60 ఆర్‌ఎల్ కాలువలో పూడిక తీత పనులు యంత్రాల సాయంతో జరుగుతున్నాయి. గతంలో పనులు జరగక కాలువ పరిధిలోని పెద్దబొడ్డపాడు, సీతాపురం,కొండవూరు,బెండి గ్రామాల ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం కాలువలో పూడికతీత పనులు జరుగుతుండడంతో ఈ ఏడాది సక్రమంగా సాగునీరు అందుతోందని రైతులు ఆశిస్తున్నారు.

● ఔదార్యం



మిత్రుని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. అంపురం గ్రామానికి చెందిన నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదు. విషయం తెలుసుకున్న పలు సేవా, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి కొంత ఆర్థిక సాయం చేశాయి. మృతుడు నారాయణతో కలిసి మరం సరియాపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి స్నేహితులు రూ. 40,700 సేకరించారు. ఈ మొత్తానికి సంబంధించి కుమార్తె జస్సీ పేరు మీద సుకన్య యోజన పథకంలో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును ఆదివారం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. -కంచిలి

● ఘనంగా గురుపౌర్ణమి



మండల కేంద్రం కంచిలిలోని రాధాకృష్ణ ఆలయం ఆవరణలో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయం సంరక్షణ కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. గురు పౌర్ణమి ప్రాధాన్యతను ప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సోంపేట ఖండ ప్రతినిధులు, కంచిలి ప్రజలు, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు. -కంచిలి

● వరుణుడు కరుణించాలని..



వర్షాలు కురావాలని.. రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ పెద్దమురహరిపురం గ్రామంలో రైతులు ఆవేటి పూజలను ఆదివారం చేశారు. ఇందులో భాగంగా మరిడమ్మ, ఉజ్జిడమ్మ అమ్మవార్లకు చల్లనం పూజలు నిర్వహించారు. ముర్రాటలు సమర్పించి వానలు కురవాలని, పాడిపంటలు పండాలని మొక్కుకున్నారు. స్థానిక సర్పంచ్ గొరకల వసంతరావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కె.గోపాల్, గర్తం దానేసు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. -వజ్రపుకొత్తూరు

దారుణంగా కంచిలి మెయిన్ రోడ్డు



ఎస్సీ కాలనీ ఎదురుగా రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిలో వాహనదారుల రాకపోకలు



ఎస్‌బీఐ కూడలి వద్ద రోడ్డు దుస్థితి



మఠం కంచిలి వద్ద గోతులతో సతమతం



ఎస్.ఆర్.సి.పురం మెయిన్ రోడ్డులో ఇలా..

కంచిలి: మండల కేంద్రం కంచిలి మెయిన్‌రోడ్డు దారుణంగా తయారైంది. ఎటువంటి మరమ్మతులు గాని, అభివృద్ధి చేపట్టకపోవడంతో పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ రోడ్డు మీదుగానే మండల కేంద్రానికి వివిధ పనులు నిమిత్తం వచ్చేవారు, సోంపేట రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు, ప్రముఖ కొబ్బరి వ్యాపార కేంద్రానికి వచ్చే రైతులు, వ్యాపారులు, విద్యాసంస్థలకు వచ్చే విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. ఆర్అండ్‌బీ శాఖ పరిధిలోకి వచ్చే ఈ రహదారి ఇంత దారుణంగా తయారైనా కూడా సంబంధిత శాఖ యంత్రాంగం కనీసం మరమ్మతులు కూడా చేపట్టని దుస్థితి. ఈ విషయాన్ని సంబంధిత ఏఈ మోహనరావు వద్ద ప్రస్తావించగా.. రోడ్డు అభివృద్ధికి నిధులు వచ్చాయన్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు



శ్రమదానం చేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.ఇమ్మాన్యుయేల్ రాజ్ పిలుపునిచ్చారు. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో స్వేచ్ఛ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కేధారిపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు ఇంజినీర్లుగా పని చేస్తూనే మరో వైపు మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు విద్య, వైద్యం, పరిశుభ్రతను అందించాలన్న లక్ష్యంతో ఆర్గనైజేషన్ పేరుతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా సభ్యులతో కలసి గ్రామంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ డైరెక్టర్ కూన విష్ణుమూర్తి, రూరల్ ఎస్ఐ ఎన్.లక్ష్మణ్, సర్పంచ్ నీలాపు సారధిరెడ్డి, డాక్టర్ పూడి కిరణ్‌కుమార్, మండల ఇంజినీరింగ్ సహాయకులు డి.హరిశ్చంద్ర, ఎం.సాయికృష్ణ, ఎ.విశ్వనాథం, సీహెచ్ రవికుమార్, ఎస్.సంతోష్‌కుమార్, బి.మనోజ్‌కుమార్, ఎస్.ప్రవీణ్, జి.బలరాం, ఆర్.రాము, అంబటి కుమారీ ఉన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం



పతావిష్కరణలో వందనం చేస్తున్న పౌరులు

ఇచ్ఛాపురం రూరల్: హిందువుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని ఖండ సమరసత ప్రముఖ్ రాజు జయకృష్ణ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం డొంకూరు గ్రామంలో పతావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత పౌరుడుగా మనందరం దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.

అమ్మవార్లకు పూజలు



పూజల్లో భక్తులు

వజ్రపుకొత్తూరు రూరల్: రైతులు ఎంతో ఆశతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవుతున్న తరుణంలో పాడి పంటలు సంవృద్ధిగా పండి తమ ఇంట సిరులు కురవాలని కోరుతూ పల్లిసారధి గ్రామంలో ఆదివారం అషాఢ మాసం విత్తనాల వారాల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి అమ్మవారికి, కొండపల్లి, చండి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల నడుమ రథాలను ఊరేగింపుగా ఆలయాలకు చేరుకొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

కోటబొమ్మాళి-మూలపేట రోడ్డు విస్తరణకు సన్నాహాలు!

కోటబొమ్మాళి:

కొత్తపేట జాతీయ రహదారి నుంచి కోటబొమ్మాళి-సంతబొమ్మాళి -మూలపేట వరకూ 25 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. మూలపేట పోర్టు పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయి. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించేందుకు ఈ రోడ్డు విస్తరణకు త్వరలో సర్వే చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పుడు కొత్తపేట-కోటబొమ్మాళిలో 50 అడుగుల రోడ్డు ఉండగా దాన్ని 80 అడుగులకు విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది.

రూ. 2.30 కోట్లతో తారురోడ్డు నిర్మాణం

కొత్తపేట-కోటబొమ్మాళి-సంతబొమ్మాళి రహదారిపై పోర్టు వాహనాలు ఎక్కువగా తిరుగుతుండడంతో రోడ్డు గోతులమయమైంది. దీంతో గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2.30 కోట్ల రూపాయలతో పాడైన రోడ్డు స్థానంలో తారురోడ్డు నిర్మాణం చేపట్టేందుకు పనులు మంజూరయ్యాయి. అయితే ఎన్నికల నేపథ్యంలో ఆ పనులు వాయిదా పడ్డాయి. ఇప్పటికే రూ. 2.30 కోట్లు నిధులు మంజూరయ్యాయని.. సంబంధిత కాంట్రాక్టర్ ముందుకువస్తే త్వరలో తారురోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆర్అండ్‌బీ డీఈ తిరుపతిరావు ఆదివారం తెలిపారు.




కొత్తపేట-కోటబొమ్మాళి-సంతబొమ్మాళి రోడ్డు

కృష్ణావతారంలో జగన్నాథుడు



సోంపేట: కృష్ణావతారంలో జగన్నాథుడు



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో శ్రీరాముని అవతారంలో జగన్నాథుడు



ఇచ్ఛాపురం: విష్ణుమూర్తి అవతారంలో స్వామివారు

సోంపేట: జగన్నాథ రథయాత ఉత్సవాల్లో భాగంగా సోంపేట పట్టణంలో స్వామివారు ఆదివారం కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సోంపేట పరిసర గ్రామాల భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఇచ్ఛాపురంలో విష్ణుమూర్తిగా..

ఇచ్ఛాపురం: జగన్నాథ రథయాత్రలో భాగంగా గుడించా మందిరంలో కొలువైన స్వామివారు భక్తులకు శేషపాన్పుపై పవలించే విష్ణుమూర్తిగాను, ఆదిశేషునిగా బలభద్రస్వామి వారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారిని గుడించా మందిరంలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు వింజామర సేవలను చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక గాయకులు ఎంకే రావు భక్తిగీతాలు ఆలపించారు. ఈయన గాత్రానికి కీబోర్డుపై ప్రసాద్, డ్రమ్స్‌పై ఎస్.పి.డి.బి.విశ్వనాథం సహకరించారు.

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి, కీర్తిపురం గ్రామాల్లో జగన్నాథ స్వామి భక్తులకు శ్రీరాముడు అవతారంలో దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

పాతజాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్



నిలిచిపోయిన వాహనాలు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పాతజాతీయ రహదారిపై ఆదివారం రాత్రి ట్రాఫిక్ నిలిచిపోయింది. పలాస రైల్వే మైదానంలో ఉన్నటువంటి గుండిచా ఆలయం సమీపంలో జగన్నాథ రథయాత్ర జరుగుతుండడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. సోమవారం యాత్ర ముగింపు కావడంతో భారీగా జనం వచ్చే అవకాశం ఉన్నందున పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

26న రక్తదాన శిబిరం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ రాజీవ్‌గాంధీ మున్సిపల్ బస్టాండ్ వద్ద ఈనెల 26వ తేదీన రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ సైనికుడు కొల్లి ఫాల్గుణరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా సైనికులు, మాజీ సైనికులు అందరూ కలిసి శ్రీపవన పుత్ర సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రక్తదానం చేసేందుకు ఆసక్తిగల వారు 99895 17758, 70322 03991 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

మొక్కలు నాటివేత



మొక్కను నాటుతున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: అనంతగిరి పంచాయతీ పరిధిలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. బెండిగేటు జాతీయ రహదారి పక్కన ప్రయాణికులకు నీడ కల్పించాలనే తలంపుతో రావి, మర్రి, కాము మొక్కలు నాటారు. ఈ మొక్కలను కొత్తపల్లి చిన్నాచారి సమకూర్చగా కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు, యువత ఉంగ భుజంగరావు, నీలాపు కృష్ణారావు, రంది పోలయ్య, బందాపు తిరుమల, జనపాన గణేష్, లక్కోజి ప్రకాష్, దాసరి సింహాచలం, జగదీష్, వంశీ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న రథయాత్ర వేడుకలు



యాత్రకు తరలివచ్చిన భక్తజనం

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ ఆవరణలో జరుగుతున్న జగన్నాథస్వామి రథయాత్ర వేడుకలు సోమవారంతో ముగియనున్నాయి. దీంతో ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు విచ్చేశారు. ఉత్సవంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

లోహరిబందలో పారిశుద్ధ్య పనులు



పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు

కాశీబుగ్గ: మందస మండలం లోహరిబంద గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆదివారం చేపట్టారు కాలువల్లో పూడికలను తొలగించారు. పంచాయతీ సర్పంచ్ రాపాక జానకమ్మ, గ్రామ పెద్ద రాపాక శేషగిరి పనులను పర్యవేక్షించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు సూచించారు.

గరిమెళ్లకు ఘనంగా నివాళి

శ్రీకాకుళం కల్చరల్: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సాహితీ వేత్త గరిమెళ్ల సత్యన్నారాయణ జయంతి సందర్భంగా తెలుగు రచయితల వేదిక సభ్యులు ఆయన విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెరవే కార్యదర్శి ఆర్.వి.రమణమూర్తి మాట్లాడుతూ.. తన కలం, గళంతో పాటలను గొంతెత్తిపాడి తెల్లదొరలను ఎదిరించిన గొప్ప దేశభక్తుడు గరిమెళ్ల అని కొనియాడారు. వేదిక ప్రతినిధి మంగిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గరిమెళ్ల శ్రీకాకుళం జిల్లాకు చెందిన వాడు కావడం గర్వకారణమన్నారు. పూడి జనార్దనరావు పాఠ్యపుస్తంలో ఉన్న గరిమెళ్ల రచించిన మాకొద్దీ తెల్లదొరతనం పాటను గానం చేశారు. ఉమాకవి దండాలోయ్‌బాబు, దండాలోయ్ గరిమెళ్లకు, కవితను వినిపించారు. జంధ్యాల శరత్ బాబు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల పైన గిరిమెళ్ల అనేక పుస్తకాలు రచించారని, ఆయనకు సరైన గుర్తింపు లేదని అన్నారు.

భల్లూకగిరిపై ఆధ్యాత్మిక కార్యక్రమం రేపు

కాశీబుగ్గ: మందస మండలం కుంటికోట, వీరగున్నమ్మపురం, పిడి మందస పరిధిలో ఉన్నటువంటి భల్లూకగిరిపై శ్రీరామానంద యోగాశ్రమంలో ఈనెల 16వతేదీన అభేనందస్వామి పుణ్యారాధన కార్యక్రమం జరగనుంది. .ఈ విషయాన్ని నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఆశ్రమం అన్యాక్రాంతం కాకుండా సంరక్షణ, అభివృద్ధికి కమిటీ ఏర్పాటుకు అందరూ కలిసి రావాలని కోరారు.